



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 2 జూలై 2025 పేజీలు 11


### మునగనూరులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 01) : కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీని ఎంతగానో అభివృద్ధి చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ శంకుస్థాపన చేశారు.అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని ఎంతగానో అభివృద్ధి చేస్తుందని,ఆర్టీసీ ఉద్యోగులకు భద్రత కల్పించడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం భవనం నిర్మించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కాకుమాను సునీల్,కోశికె ఐలయ్య, నాయకులు వంగేటి గోపాల్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ శంకర్...!

- అందరికీ మీరు ఆదర్శం
- ఎమ్మెల్యేకు సెల్యూట్‌తో మంత్రి ప్రశంస
- ఫోన్ ట్యాపింగ్ అనేది వెధవపని
- ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 01): శంకర్ మీరు చేసిన పని అందరికీ ఆదర్శం.. ఈ రోజుల్లో ఇలాంటి పనులు చేయడం చాలా గొప్ప విషయం... మీకు హ్యాట్సాఫ్ అంటూ మంత్రి జూపల్లి శంకర్ సెల్యూట్‌తో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రశంసించారు. మంగళవారం ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా నిర్మాణమవుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్మాణా నికి 80 శాతం నిధులు ఎమ్మెల్యే స్వతహాగా భరిస్తూ దాతల సహాకారంతో గొప్ప కార్య క్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలుసుకుని ముగ్ధులయ్యారు. మిగతా 2లో

## డాక్టర్ సేవామార్గం స్ఫూర్తిదాయకం : డాక్టర్. సీ ఉమా గౌరి

### మేడ్చల్ జిల్లాలో వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆరోగ్య శాఖ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 1):వైద్యులు మానవ జీవితాలకు అండగా నిలిచే దేవదూతలవలె ఉంటారు. వారి సేవను గుర్తించి, కృతజ్ఞతగా గౌరవించాల్సిన రోజే జాతీయ వైద్యుల దినోత్సవం. మిగతా 3లో

## బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయం

- ముగ్గురు బీసీ ఎంపీలు సీనియర్ నేతలు ఉన్న అవకాశం ఇవ్వలేదు
- రాష్ట్ర అధ్యక్ష పదవి ఈటలకు ఇచ్చుంటే బిజెపి బలపడేది
- బీసీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు నామినేషన్‌కు అనుమతించకపోవడం దుర్మార్గం
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 1) తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కాకుండా ఇతరులకు కేటాయించడం బీసీలను విస్మరించడమే కాకుండా తీవ్ర అన్యాయం చేశారు. మిగతా 3లో

## ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు

- కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని నెరవేర్చాలి
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 01: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కందుకూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసిల్దార్ కే గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మిగతా 2లో

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం : మున్సిపల్ కమిషనర్ యోగేష్

## మాదకద్రవ్యాల నివారణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : శంకర్పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్





శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 1) డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని శంకరపల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ అన్నారు. మంగళవారం రోజున శంకర్పల్లిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ప్రజలతో ఆయన శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ వాహనాలలో చెత్తను వేసేటప్పుడు తడి చెత్త మరియు పొడి చెత్త వేరుగా చేసి ఇవ్వాలని వారికి సూచించారు. అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రజలకు సమస్యలు వస్తే మున్సిపల్ అధికారులను సంప్రదించాలని తెలిపారు.సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు మాదక ద్రవ్యాల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.డ్రగ్స్ మరియు గంజాయి లాంటివి ఎవరు వినియోగించకూడదని, ఈ విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు.డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి తెలంగాణ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు, మున్సిపల్ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఏ.ఈకి పృథ్వీ కాలనివాసుల వినతి



నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 01): నందిగామ మండలం జంగోనిగూడ పృథ్వీకాలనిలో గతకొంత కాలంగా విద్యుత్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. ఈ మేరకు వెంటనే కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని కోరుతూ మంగళవారం కాలనీవాసులు మండల విద్యుత్‌శాఖ ఏఈ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తరుచూ రాత్రి సమయంలో విద్యుత్ నిలిపివేసి తెల్లరేవరకు తిరిగి విద్యుత్ రావడం లేదని, దీంతో మహిళలు, పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. తమ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి వెంటనే నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చి సమస్యలు తలెత్తకుండ చర్యలు చేపట్టాలని ఏఈని కోరారు. దీంతో ఏఈ స్పందిస్తూ సమస్యను పరిష్కరించి పునరావృతం కాకుండ చర్యలు చేపడ్తామని కాలనీవాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పృథ్వీకాలనీవాసులు, విద్యుత్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ నాయకుల పుట్టిన రోజు



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 1): బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, వర్కింగ్ ప్రసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్‌ల పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం మణికొండ మున్సిపల్‌లోని నార్సింగిరోడ్డు గీతాంజలి వేదిక స్కూల్ దగ్గరలో గల ధరణి ప్లాటినం బిల్డింగ్ రెండో అంతస్తులో ఏర్పాటుచేయగా ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఇంచార్జి, యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేయించి సన్మానం చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం బోజన సధుపాయాలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, బిఆర్ఎస్ స్టూడి ంట్ విభాగం, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిల్ల రైతువేదికలో ముమ్మరంగా రైతు కార్డు నమోదు కార్యక్రమం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండలం నాగిళ్ళ రైతువేదికలో ఏఈఓ రాజేష్‌నాయక్ ఆధ్వర్యంలో రైతు కార్డుకు వివరాల నమోదు కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఈ సందర్భంగా క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాలు, తాండాలకు చెందిన రైతులు తమ ఆధార్ కార్డులతో పాటు ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన ఫోన్ తీసుకొని రైతు వేదిక వద్దకు వచ్చి వివరాలు నమోదు చేయించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతులకంతా పిఎం కిసాన్, ఫసల్ భీమా యోజన , వాటర్ షెడ్ మేనేజ్‌మెంట్, ఎరువుల సబ్సిడీ వంటి పలు రకాల పథకాలను పొందడానికి రైతు కార్డు తప్పని సరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# 9న దేశవ్యాప్తి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జులై 01) :మున్సిపల్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 25 వేల రూపాయలకు పెంచాలని

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్ అన్నారు.మంగళవారం తుర్కయంజాల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సక్రు నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న వర్కర్స్ కు కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు ఇచ్చే కిట్లు, సబ్బులు, షాంపులు, నూనె, చీపుర్లు, సాక్సులు,బట్టల కుట్టుకూళ్ళు ఇవ్వాలన్నారు. కార్మికులకు వారంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ నుండి పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలుపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ కార్మికులు రమేష్,బాల నరసింహ, అనిత, శోభ, సునీత, హేమలత, ఈదమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలని అడిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకం ప్రారంభించారని మేనమామగా లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు.రూపాయి రూపాయి దాచుకుని ఆడపిల్ల పెళ్లి చేసే తల్లిదండ్రులు ప్రభుత్వానికి ఎదురుచూస్తుంటే, వారిని నిరాశపరచడం దుర్మార్గం. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే, మాట నిలబెట్టుకోవడమే అసలైన పాలన, అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ చైర్మన్ కృష్ణ నాయక్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్చ నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు,సదానంద్ గౌడ్, ప్రవీణ్ నాయక్, మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్,సురేష్, రాములు,మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్,పారిజాతం,యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా,మైనారిటీ,కార్మిక,స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్,సామయ్య,దీక్షిత్ రెడ్డి,మహ్మద్ ఆలీ,నవీన్ కుమార్,వెంకటేష్, పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య,తేజ నాయక్, అంజయ్య,వెంకటేష్ గౌడ్ ,నర్సింహా,రామకృష,ఉదయ్,హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అశోక్,అరుణ్,గణేష్ గౌడ్,వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ శంకర్...!



**మొదటిపేజీ తరువాయి...** ఇంతపెద్ద మొత్తాన్ని భరించి ప్రభుత్వ కళాశాల నిర్మాణం చేపట్టాలనే ఆలోచన మీకు రావడం అభినందనీయమని సెల్యూట్ చేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ప్రశంసించారు. స్వప్రయోజనాలను ఆశించకుండా భవిష్యత్ తరాల కోసం వీర్లపల్లి శంకర్ చేస్తున్న పని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇంటర్ విద్యార్థులకు ఎమ్మెల్యే సొంత ఖర్చులతో మధ్యాహ్న బోజనం అందించడం, చెత్త సేకరించే చిన్నారులను ఆటోలో దగ్గరుండి తీసుకుపోయి 25 మందిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం వంటి అంశాలను తెలుసుకున్న మంత్రి ఎంతో పొంగిపోయారు. ఇంత గొప్ప ఆలోచనలు ఉన్నవారు నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశమై మీడియా అడిగిన ప్రశ్నకు మంత్రి జూపల్లి స్పందిస్తూ చేసిన వెదవ పనికి సిగ్గుపడాల్సింది పోయి దాడులు చేస్తామని ప్రకటించడం సహించబోమన్నారు. ప్రభుత్వం చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటి వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూరి భస్వం, రఘునాయక్, మహ్మద్ ఇబ్రాహిం, అందె మోహన్, ముబారక్, అశోక్, గంగనమోని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో సత్తా చాటిన తరుణ్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జులై0 1) : నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలోని గాజులోని భావి, తాండకు చెందిన. రామావత్ రవి నాయక్ కుమారుడు తరుణ్ ఇటీవల వెలువడిన జేఈఈ, ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 56వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆమనగల్లు పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు, సంఘ సేవకుడు పాపిశెట్టి రామువిద్యార్థి తరుణ్ పట్టణంలోని ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రామన్న సేవా సమితి సభ్యులు. శృతిలయ కల్చరల్ చైర్మెన్ చిత్తరంజన్ దాస్?,భాస్కర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

◆ నర్సిములు సేవలు మరువలేనివి
◆ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



పెద్దేముల్ బాలుర వసతి గృహంలో పదవి విరమణ పోందిన నర్సిములును సన్మానిస్తున్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 01)**: ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బాలుర బీసీ వపతి గృహంలో పనిచేస్తు పదవి విరమణ పోందిన నర్సిములకు తహసీల్ధార్ వెంకటేష్ ప్రజాద్, డిప్యూటి తహసీల్దార్ శ్రీనివాస్, బాలుర బీసీ వసతి గృహ వార్డెన్ బాల్‌రాజ్‌తో పాటు పలు శాఖల అధికారులు బందువులు నర్సిములుకు ఘనంగా శాలువతో సన్మానం చేశారు.

ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ వసతి గృహంలో పనిచేస్తున్న వార్డెన్, కింది స్థాయి సిబ్బంది పిల్లలను తల్లి తండ్రుల కంటే ఎక్కువ చూసుకోవలసి వస్తుందని తెలియచేశారు. పది సంవత్సరాల నుండి వాచ్‌మెన్ నర్సిములు పెద్దేముల్‌లో పని చేస్తు ఇక్కడనే పదవి విరమణ పోందడం ఎంతో సంతోశంగా ఉందన్నారు. వార్డెన్ బాల్‌రాజ్ మాట్లాడుతూ నర్సిములు పెద్దేముల్ బాలుర వసతి గృహంకు ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. వసతి గృహంలో విద్యార్ధుల జైనింగ్ సమయంలో నర్సిములు విద్యార్ధుల తల్లి తండ్రులకు నచ్చచెప్పి విద్యార్ధులు వసతి గృహంలో ఉండేల చుశేవారన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ అవినాష్, జూనియర్ అసిస్టెంట్ రమేష్‌తో పాటు వసతి గృహ సిబ్బంది మొగులప్ప, హన్మంతు, రాముతో పాటు కుటుంబ సభ్యులు అనిత, కంసమ్మ, మహేందర్, ఆనందంతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభూత్వ నిబంధన ప్రకారమే గృహం నిర్మించాలి

ఎంపిడిఓ.రాజమల్లయ్య

**మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై01)** :ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మఇల్లు నిర్మించుకోవాలనీ ప్రభుత్వ నిబంధనలు కాదనీ తమ ఇష్టానుసారంగాగృహాలు నిర్మిస్తే బిల్లులు చెలించ బడవనీ ఎంపిడిఓ రాజమల్లయ్య తెలిపారు. మండలంలోని మల్లిఖార్జునగిరిలో ప్రభుత్వం మంజూరి చేసిన ఇంటికి వారుఅధికారులతో కలసి ముగ్గువేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా గృహా నిర్మించరాదనీర్మిస్తే బిల్లులు రావనీ ఆయన తెలిపారు.గృమ నిర్వానం చెపట్టినట్లు బిల్లులు వస్తాయనీ కట్టకుండా బిల్లులు రావనీ అర్హులకు మొదటి విడుతగాఇండ్లు మంజూరి జరిగాయనీ లబ్ధీ దారులు విధిగా గృహాలు నిర్మించు కోవాలన ఆయఎన తెలిపారు.మల్లి ఖార్జునగిరి కాంగ్రెస్ నాయకుడు పట్నం అశోక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లుపేదలకు ఓ వరమని అర్హులైన ప్రతి వారికి విడుతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరి జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆశిస్సులతో మండలానికి మరిన్ని పక్కగృహాలు వచ్చెలా చూస్తామనీ విడుతల వారిగా అర్హులైన ప్రతి లబ్ధీదారునికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి జరుగుతాయనీ ఆయన తెలిపారు. ఈకార్ర్యక్రమంలోసత్యనారాయణ,శ్రీనివాస్ కార్యదర్శీ, ఈశ్వరమ్మ, గ్రామస్తులు పాల్గోన్నారు.



# మొక్కలను నాటండి.. ప్రాణవాయువును పొందండి!

స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరరావు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (జులై 01):**
మనిషికి చెట్లు ప్రాణాధారమని, అవి లేకుంటే సమస్త జీవరాశి మనుగడ ప్రమాదంగా మారుతుందని మూడుచింతల పల్లి మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీపాద రామేశ్వరరావు అన్నారు. మున్సిపల్ 100రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీలోని పోతారం వార్డు కార్యాలయం నందు మొక్కలను నాటారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, నాగిశెట్టిపల్లి లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు, వృక్షాల వల్ల ఆక్సిజన్, పండ్లు, ఆయుర్వేద ఔషధాలు, ఆహార పదార్థాలు అందిస్తాయని తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రతి వ్యక్తి విరివిరిగా మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా గుర్తించాలని మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్ పేర్కొన్నారు.
యోగం, ఆయుర్వేదం సంస్కృతిలో ఒక బాగం అని.. ప్రతి మొక్క ఒక ఔష ధ గుణం కలిగి ఉంటుందని, వాటి ప్రాధాన్యత తెలిసినప్పుడు హాస్పిటల్ ఖర్చులు తగ్గించు కోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న స్పెషలాఫీసర్

# డాక్టర్ సేవామార్గం స్ఫూర్తిదాయకం

: డాక్టర్. సీ ఉమా గౌరి

మొదటిపేజీ తరువాయి... ఈ సందర్భాన్ని పురస్కరిం చుకుని మంగళవారం మేడ్చల్–మల్కా జిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సీ ఉమా గౌరీ అధ్యక్షత న జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..
"ప్రతి ప్రాణం వెనుక ఒక వైద్యుని సేవ ఉంటుంది. వైద్యుల నిస్వార్థ కృషికి సమాజం ఎప్పటికీ రుణపడి ఉంటుంది. జిల్లాలోని పల్లె దవాఖానాలు, బస్తీ దవాఖానాలు, అర్బన్ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలందిస్తున్న వైద్యులు అనేక సవాళ్లను అధిగమిస్తూ ప్రజలకు చేరువైన ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా కోవిడ్ సంక్షోభ సమయంలో వారు ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన తీరు చిరస్మరణీయమైనది. డా. బిదాన్ చంద్ర రాయ్ చూపిన సేవామార్గం ప్రతి వైద్యుడికి మార్గదర్శకంగా నిలవాలి" అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కీసర డివిసన్ జిల్లా ఉప వైద్యాధికారిణి డా. శోభారాణి, మల్కాజిగిరి డివిసన్ జిల్లా ఉప వైద్యాధికారిణి డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. శ్రీదేవి, డా. మల్లేశ్వరి, డా. గీతా, డా. చంద్రకళ, డా. కౌశిక్, డా. వినోద్‌లు పాల్గొన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బందీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వక పోవడం అన్యాయం



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 1) తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కాకుండా ఇతరులకు కేటాయించడం బీసీలను విస్మరించడమే కాకుండా తీవ్ర అన్యాయం చేశారని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజక వర్గ కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ విమర్శించారు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కావడానికి ముగ్గురు బీసీ ఎంపీలకు బీసీ ఎమ్మెల్యేకు అనేకమంది బీసీ సీనియర్ నేతలకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ అవకాశం కల్పించలేదని రాజ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు గతంలో బీసీల ముఖ్యమంత్రిని చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని కనీసం శాసనసభ పక్ష నేతగా కూడా బీసీలకు అవకాశం ఇవ్వలేదు ఇప్పుడు ఒక బీసీ నాయకుని రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తారని అనుకున్న చివరి క్షణంలో బీసీలకు మొండి చేయి చూపిందని అన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడేదని అన్నారు బిసి ఎమ్మెల్యే రాజాసింగ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నామినేషన్‌కు అనుమతించక పోవడం దుర్మార్గమైన చర్య అని రాజ్ కుమార్ అన్నారు.

# జిల్లా నూతన వైద్య ఆరోగ్య శాఖ అధికారినిగా డా. కె. లలితా దేవి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 01): వికారాబాద్ జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కె. లలితా దేవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి విరమణ పొందడం వల్ల రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్ హనుమకొండ జిల్లాలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (డిటిటి) గా పనిచేస్తున్న డాక్టర్ లలితా దేవిని వికారాబాద్ జిల్లా నూతన డిఎం ఎచ్ఓగా నియమించారు. విధులలో చేరిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ని, అడిషనల్ కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు.

# అష్టమంగళ ప్రశ్న పరిహార పూజ

కార్యక్రమంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, కర్ణాటక మాజీమంత్రి అరవింద్ లింభా వాలి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :- కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మూడు రోజుల నుండి అష్టమంగళ ప్రశ్న పరిహార పూజ హెూమం కార్యక్రమం నిర్వహించిన కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింభావాలి ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొని హెూమం నిర్వహించారు అనంతరం రేణుక ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు మంగళవారం ముగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి నా వంతు సహాయంగా దేవాదాయ శాఖ తరపు నుండి కోటి రూపాయల నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, దేవదాయ శాఖ చైర్మన్ నవీన్ చంద్రారెడ్డి, ప్రదీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, కోతి గోపాల్, రామచంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మేస్త్రి శ్రీనివాస్ వడ్డే, రాందాస్ పందరి, గో టిక రాజశేఖర్ రెడ్డి, సాయి పూర్ నరసింహులు, శ్రీనివాస్ గౌడ్, కొత్లాపూర్ రేణుక ఎల్లవ్వ డైరెక్టర్లు రాజు తదితరులు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూలై 0 1) : ఆమనగల్లు మునిసిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలను అభివృద్ధి పరిచి రెండు మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్కో మున్సిపాలిటీకి రూ. 15 కోట్ల చొప్పున రూ. 30 కోట్లకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆమనగల్ మున్సిపాలిటీలోని ధరణి, కె.వి.ఆర్ వెంచర్ల లో 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ, 26 లక్షలతో నిర్మించిన ఓపెన్ జిమ్ లను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ, నాగర్ కర్నూల్?మ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్ లతో కలిసి ఆయనప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. నియోజకవర్గానికి ముఖ్య కూడలి అయిన ఆమనగల్లు మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్సిపాలిటీలో రూ 25 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు ఇప్పటికే రూ 10 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. అభివృద్ధి కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని చెప్పారు మనప్రాంతానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడం అదృష్టంగా భావిస్తున్నానని సమస్యలన్నిటిని ఆయన దృష్టికి తీసుకెళ్లి పెద్ద మొత్తంలో నిధులను మంజూరు చేయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా మంచినీటి ఎద్దడి నివారణకు రూ. 32 కోట్లు మంజూరు అయ్యాయని పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఆమనగల్లు సురసముద్రం చెరువు సుందరీకరణకు అదనంగా మరో రూ. 2.50 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు మునిసిపాలిటీలోని అన్ని వార్డులలో అంతర్గత మురుగు కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు రెండు పార్కుల నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్? అధ్యక్షుడు యాట నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు, గుర్రం కేశవులు, మానయ్య, జగన్?,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు కండె పాండురంగయ్య,తాళ్ల రవీందర్, వస్పుల శ్రీశైలం, నాయకులు, దారెడ్డి అంజన్ రెడ్డి, అనిత విజయ్, మెకానిక్ బాబా, సత్యం, ఖాదర్, కరీం, సురేష్, గౌస్, హరిలాల్, రహీం, విజయరాథోడ్, , మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా నాయక్, ఖలీల్, ఆలీం, సుమన్ అంజద్, తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 4న కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల అధ్యక్షులతో మల్లికార్జున ఖర్గే సమావేశం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 4న మధ్యాహ్నం 2 గంటలకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బిఎల్‌ఓలకు శిక్షణ సమర్థవంతంగా నిర్వహించాలి : ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 01): జూలై 3 నుండి 17 వరకు నిర్వహించే బిఎల్ఓ లకు శిక్షణ తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఏఎల్ఎంటి అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ కు కందుకూరు ఈఆర్ఓ,ఆర్డిఓ ఇంటింటి సర్వే గురించి శిక్షణ అందించారు. కార్యక్రమంలో ఏఎల్ఎంటి లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 1)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ గవర్నమెంట్ ప్రాథమిక పాఠశాలలో విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మంగళవారం మొదటి తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు మొత్తం 786 వ్రాత పుస్తకాలను అందజేశామని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు అన్నారు. బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు, ది సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ జన్మదినం సందర్భంగా సంస్థ సభ్యురాలు ఉమాదేవి సీతారాం ఆర్థిక సహకారంతో నోట్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సంస్థ సభ్యులు దిలిప్ కక్కడ, రాజశేఖర్, బొడ్డు శ్రీధర్, సుమనలిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ఎం. నాయక్, ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఖాజా మోయినుద్దీన్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడి కరుణకై ఆర్కపల్లి గ్రామస్థుల ప్రత్యేక పూజలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): వానాకాలం పంటల సాగు ఆరంభంలో వర్షాలు కురిసి ఆ తరువాత బుర్ర గాలులలో విత్తనాలు నాటిన అన్నదాతలంతా ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో మాడ్గుల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆర్కపల్లి గ్రామస్థులు వరుణుడికి కరుణకు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, ఏపి జంగయ్య, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, గ్రామస్థులంతా గ్రామంలోని బొడ్రాయి, కోటమైసమ్మ, రేణుకా ఎల్లమ్మదేవత, కన్యకాపరమేశ్వరీ, ముత్యాలమ్మ ఆలయాల వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా కులమతాలకు అతీతంగా గ్రామస్థులు చేపట్టిన పూజలు ఫలించి వర్షాలు సమృద్ధిగా కురువాలని యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు , గ్రామస్థులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, కాస పర్వతాలుకురుమ, బండ రాములు, బండ జంగయ్య, సురకారపు జంగయ్య, శివలింగం, శంకర్‌గౌడ్, కొల్కులపల్లి బిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లో నివాసముండే వారిని ఎవరైనా బెదిరిస్తే క్రిమినల్ కేసులు పెడతాము: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (జులై 01) డబుల్ బెడ్ డబుల్ బెడ్ రూమ్ లో నివాసముండే వారిని ఎవరైనా బెదిరిస్తే క్రిమినల్ కేసులు పెడతాం అని హెచ్చరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ .మంగళవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగిగూడ ప్రాంతంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ వివాసాలలో ఉంటున్న ప్రజలు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు హరీష్ గౌడ్ సహకారంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. తామంతా వివిధ ప్రాంతాలలో ఉండే నిరుపేదలము. తమకు రాష్ట్ర ప్రభుత్వం బైరాగి గుడా లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. ఉద్యోగాలకి వెళ్లడానికి బైరాగి గూడ ప్రాంతం దూరంగా ఉండడంతో .తమకు వచ్చిన ఇండ్లను అద్దెకు ఇచ్చామని వెల్లడించారు. అలా అద్దెకు ఇవ్వడంతో మీరు ప్రభుత్వం ఇచ్చిన ఇండ్లను అద్దెకు ఎలా ఇస్తారని . వచ్చిన ఇండ్లను రద్దు చేయిస్తామని కొంతమంది బెదిరింపులకు పాల్పడుతు డబ్బుల వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలి చాలని జీవితాలతో నెట్టుకొస్తున్న తమను ఇలా బెదిరించడంతో ఏం చేయాలో అర్థం కాక. సమస్యను స్థానిక నాయకుడు హరీష్ గౌడ్ కు తెలుపమన్నారు. ఆయన ఎమ్మెల్యే కు సమస్యను తెలపడంతో. వెంటనే ఎమ్మెల్యే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. నిరుపేదలను ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ ఇళ్లలో వివాసం ఉంటున్న నిరుపేదలను స్వార్థం కోసం బ్లాక్ మెయిల్ చేస్తూ.. పత్రికలను అడ్డం పెట్టుకొని డబ్బులు వసూలు చేస్తున్న ముఠా కు ఎవరు కూడా సహకరించవద్దని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎమ్మెల్యే కు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తికి గుర్తింపు

–రామచంద్రరావుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవీ రావడం అభినందనీయం

–మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 1) ః పార్టీ కోసం కష్టపడ్డా రామచంద్రరావుకు తగిన గుర్తింపు దక్కిందని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడం చాలా సంతోషకరమని చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ కోసం 40ఏళ్లుగా ఎన్నో రకాలుగా సేవలందించారని, విద్యార్థి దశ నుండి జాతీయవాదంతో ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన చేసిన పోరాటం చాలా గొప్పదని, నిత్యం పార్టీకి కార్యకర్తలకు అందుబాటులో ఉండే కార్యకర్తలను గుర్తించి భారతీయ జనతా పార్టీ అధిష్టానం రామచంద్రరావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చిందని, ఆయన ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తుందన్నారు. కొత్త అధ్యక్షుని నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ శర్వలింగం, బీజేపీ సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శివశంకర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీమోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎ.అశోక్, బీజేవైఎం అధ్యక్షులు బండారి చంద్రశేఖర్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు గణేష్, మహేశ్వర్‌రెడ్డి, జైసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# “డాక్టర్స్ డే” సందర్భంగా ఘనంగా సంబరాలు

## అరుంధతి విద్యాలయ ప్రాంగణంలో వైద్య వృత్తికి విశిష్ట సత్కారం

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):**
జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కీసరలోని అరుంధతి విద్యాలయంలో మంగళవారం ఉదయం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రసిద్ధ ఆరోగ్య సేవకుడు, ఆర్ఎస్ సంస్థల సమూహం వ్యవస్థాపకులు, ముఖ్య కార్యనిర్వాహకుడు డాక్టర్ రాహుల్ నాయక్ హాజరై, విద్యార్థులకు ప్రేరణాత్మకంగా మార్గదర్శనం చేశారు.

**చతుర్ముఖ పరిశ్రమల నిర్వహణలో డాక్టర్ రాహుల్ నాయక్ కు విశిష్ట స్థానం:**
డాక్టర్ రాహుల్ నాయక్ నేతృత్వంలోని ఆర్ఎస్ సంస్థల సమూహం ఆరోగ్యం, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ వ్యూహాలు, గణాంక విశ్లేషణ రంగాల్లో వినూత్నతకు మారుపేరు. ఈ సంస్థలలో ఆర్ఎస్ ఆసుపత్రి, ఆర్ఎస్ టెక్నాలజీ సొల్యూషన్లు, ఆర్ఎస్ కనెక్ట్, నిర్ణయ్ అనే అనుబంధ సంస్థలు ఉన్నాయి. సేవా భావనతో ప్రజలకు శ్రేయస్సు అందించడంలో ఈ సంస్థలు ముందంజలో ఉన్నాయి. విద్యార్థుల్లో సేవా భావనను, ఆరోగ్యంపై అవగాహనను పెంపొందించాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, వైద్య వృత్తికి గౌరవార్థంగా నృత్యాలు, గీతాలు, ప్రసంగాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థుల ప్రతిభను ఉపాధ్యాయులు ప్రశంసించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ నాయక్ మాట్లాడుతూ – “మంచి ఆరోగ్యాన్ని సాధించాలంటే సమతుల్యమైన ఆహారం, క్రమబద్ధమైన శారీరక వ్యాయామం అవసరం. స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే ఏ వృత్తిలోనైనా విజయం సాధించవచ్చు,” అని విద్యార్థులకు సూచించారు. ఆయన మాటలు విద్యార్థులకు ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపాయి.




చిన్నారులు పాటలు, నృత్యాలతో సందడి చేస్తూ వైద్య వృత్తిపై గౌరవాన్ని ప్రతిబింబించేలా తమ ప్రతిభను ప్రదర్శించారు. స్కూలు యాజమాన్యం తరపున ముఖ్య అతిథికి ఘన సత్కారం జరిగింది.

**సేవా మనోభావాన్ని పెంపొందించడమే ముఖ్య ఉద్దేశ్యం:**
కార్యక్రమ ముగింపులో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్న మాట్లాడుతూ – “ప్రాణాలు కాపాడే డాక్టర్లను ద్వితీయ దైవంగా భావించే ఈ రోజు విద్యార్థుల్లో సేవా భావన పెంపొందించడమే మా ప్రధాన ఉద్దేశ్యం,” అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతిమ, కృష్ణవేణి, హిమబిందు, మసూద్ ఆలంఖాన్, వర్షిణి, భవాని, సాహిత్య, సరిత, జయ స్వరాజ్యలత తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ప్రజలు ఉండాలి : ఎంపీఓ యాదయ్య



**యాలాల్ మేజర్ న్యూస్:(జూలై 01)** మండలం పరిధిలోని జక్కెపల్లి గ్రామంలో మురుగు నీరు ఇండ్ల మధ్యలో నిల్వ ఉండటంతో ప్రజలు రోగాల బారినపడ కుండా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.వ్యాధుల సీజన్‌లో జాగ్రత్తలు పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటామంటున్నారు.ప్రజలకు అవగాహన కల్పించారు ఇరు వర్గాల వారిని సముదాయించి ఇంటి ముందు నిల్వలేకుండా నీరు పారే విధంగా పరిష్కరించారు.అనంతరం గ్రామకంఠం భూమి ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడ తొలగించుటకు సంబంధిత వ్యక్తులకు సూచించారు.ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన... శామీర్‌పేట్ బీజేపీ నాయకులు



రామచంద్ర రావుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న బిజెపి నాయకులు

**షామిర్ పేట, మేజర్ న్యూస్ (జూలై 1):**
తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన రాంచందర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు శామీర్‌పేట్ మండలానికి చెందిన బీజేపీ నాయకులు మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు రాంచందర్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా అభినందనలు తెలిపారు.
ఇటీవలి పార్టీ నిర్ణయానుసారం మాజీ ఎమ్మెల్సీ అయిన రాంచందర్ రావు రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ వేళ ఆయనను కలిసిన నాయకులు, పార్టీ బలోపేతానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం పవన్ గౌడ్, శివ, వర ప్రసాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (జులై 01)៖ దోమ మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దోమ మండల అభివృద్ధి అధికారి గ్యామానాయక్ హాజరై పాఠశాల ఎంరోల్మెంట్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, వర్కుబుక్స్, యూనిఫామ్ గురించి స్కూల్ వారీగా తెలుసుకున్నారు. మండలంలోని అన్ని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అన్నారు. బేస్ లైన్ టెస్ట్ పరీక్ష నిర్వహించి ఆన్లైన్ ఎంట్రీ చెయ్యాలి, టాయిలెట్ లేని స్కూల్,కంపౌండ్ వాల్, కిచెన్ షెడ్ వివరాలు గురించి తెలుసుకున్నారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ యూ డైస్' లో స్టూడెంట్స్ – టీచర్స్ మాడ్యూల్ స్కూల్ ప్రొఫైల్ పూర్తిచేయడం,ఏం డి యం మెస్సేజ్ ఎఫ్ ఆర్ ఎస్ రోజువారిగా పంపాలియం డి యం మెనూ ఫాల్లో చేయడం, వంట పరికరాలు క్లిన్ చేయడం,సి.గ్రేడ్ విద్యార్థులను గుర్తించాలి, టిఎల్‌యం తో విద్య బోధన చెయ్యాలి,తదితర అంశాలు గురించి రివ్వు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంబెర్నాథ్, లాల్య నాయక్ ఆంజనేయులు గౌడ్, కేశవులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల యం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ప్రత్యేక పూజలు చేసిన, బుయ్యని, మాజీ మంత్రి



**తాండూరు మేజర్ న్యూస్ (జులై 1)** తాండూరు నియోజకవర్గం, తాండూరు మండలంలోని కోతులా పూర్ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం నాడు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కర్ణాటక రాష్టానికి చెందిన మాజీ మంత్రి అరవింద్ లింబవాలి దర్శించుకున్నారు, పలువురు నేతలు తదితరులతో కలిసి వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కృప తో అందరు సంతోషంగా ఉండాలి అని వారు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని, మాజీ మంత్రి అరవింద్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షులు రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి. నేతలు వడ్డే శ్రీనివాస్, గోపాల్, రాందాస్. తదితరులు పాల్గొన్నారు .

# జూలై 9 సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ పిలుపు

## దమ్మాయి గూడ మున్సిపల్ ఆఫీసు వద్ద వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):
దేశవ్యాప్తంగా జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. దమ్మాయిగూడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు, కీసర ఉమ్మడి మండల ప్రతినిధి బంగారు నర్సింహారావు మాట్లాడుతూ “కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచేస్తోంది. కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి” అన్నారు.
అలాగే దమ్మాయి గూడ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై ఆయన కీలక డిమాండ్లు వెల్లడిస్తూ... మున్సిపల్ కార్మికులందరినీ భేషరతుగా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. కనిష్ఠ వేతనంగా రూ.26,000 అమలులోకి తీసుకురావాలి. అందరికీ ఈఎస్ఐ,పీఎఫ్ సదుపాయాలు కల్పించాలి. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి. వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాన్ని అమలు చేయాలి.అలాగే మున్సిపల్ కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైన గ్లౌజులు, మాస్కులు, సబ్బులు, నూనె, యూనిఫాం, రైన్ కోట్‌లు వంటి కిట్లు తక్షణమే అందించాలన్నారు.ఈ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, సమ్మెను జయప్రదం చేసేందుకు కట్టుబడి నిలిచారు.




కార్మికులతో కలసి వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సిఐటియు నేతలు

# ఎమ్మెల్యే సహకారంతో కలకొండ జడ్పిహెచ్ఎస్‌లో అభివృద్ధి పనులు చేపడ్తాం

▶▶ గ్రామస్థుల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశాల మేరకు ఎంఇఓ, మాజీ సర్పంచ్, గ్రామస్థులతో కలిసి పాఠశాలను సందర్శించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

▶▶ పాఠశాలలో టాయిలెట్లు నిర్మాణానికి, భవన మరమ్మత్తు పనులు, మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేయడం జరుగుతుందని హెచ్ఎంకు బికెఆర్ హామి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): మాడ్గుల మండలం కలకొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలని ఇటీవల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించిన నేపథ్యంలో పాఠశాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, గ్రామస్థులతో కలిసి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కలకొండ జడ్పిహెచ్ఎస్‌ను సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, పాఠశాల భవనం, తరగతిగదులకు మరమ్మత్తులు అదేవిధంగా విద్యార్థుల తాగునీటి అవసరాల నిమిత్తం మినరల్ వాటర్ ప్లాంట్ అవసరమున్నట్లు పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో గ్రామపంచాయతి నర్సరీ ఉన్నందున చీడపురుగులు, విషసర్పాలు వస్తున్నాయని, వెంటనే నర్సరీని పాఠశాల ఆవరణ నుండి వేరేచోటికి మార్చేలా చూడాలని కోరారు. దీంతో స్పందించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ కిషన్‌రెడ్డి పాఠశాల ఆవరణను పరిశీలించి మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, పాఠశాల తరగతిగదులు, భవనానికి మరమ్మత్తులు చేపట్టేలా, మరుగుదొడ్లు , మూత్రశాలల నిర్మాణానికి కృషిచేస్తామని ఆయన వారికి హామి ఇచ్చారు. అదేవిధంగా పాఠశాలలో తాగునీటి ఇబ్బందుల తక్షణ పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి బోర్‌కు కనెక్షన్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉన్న పల్లె ప్రకృతివనంమూలంగా చెత్తా చెదారం పెరుగుతున్నదని పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బికెఆర్ దృష్టికి తేవడంతో వెంటనే ఉపాధిహామి కూలీలతో పల్లెప్రకృతివనం చెట్ల కింద శుభ్రం చేయించేలా మహత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం ఏపిఓ నర్సింగ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా బండమీది వెంకటయ్య

### బీసీల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడతా





శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 1) బీసీల అభ్యున్నతి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని శంకర్పల్లి కురుమ సంఘం మండల అధ్యక్షుడు, చేవెళ్ల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య అన్నారు. మంగళవారం రోజున జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య బండమీది వెంకటయ్యను చేవెళ్ల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండమీది వెంకటయ్య మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో చేవెళ్ల నియోజవర్గం బీసీ సంఘం అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యకు మరియు బీసీ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంఘం అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడున్న జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బీసీలకు ఎక్కువ పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలు రాజకీయంగా ఎదగడానికి రాజకీయ పార్టీలు కూడా అవకాశం ఇవ్వాలని ఆయన అన్నారు. బీసీలలోని యువత కూడా చదువు మరియు ఉద్యోగాలతో పాటు రాజకీయంగా కూడా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సత్యం, శ్రీనివాస్ మరియు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లోంచి ప్రభుత్వ భూమిని రక్షించిన రెవెన్యూ అధికారులు





శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 01) : శంషాబాద్ మండల పరిధిలోని బహదూర్ గూడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సుమారు 600ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా కోరల్లోంచి శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ ఇతర రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా నిర్మించిన ప్రీకాస్టు వాల్ ని కూల్చివేతలు నిర్వహించి ప్రభుత్వ భూమిని రక్షించి హెచ్చరించరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ రవీందర్ దత్ మాట్లాడుతూ... శంషాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ఎవరు ప్రయత్నించినా వారిపై ప్రభుత్వ పరంగా కేసులు నమోదు చేసి చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు.

# ఎల్ ఎస్ ఎస్ కాలనీలోని మంచినీటి సమస్యను పరిష్కరించిన మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్ మేజర్ న్యూస్ ( జులై 01)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిహైదర్శకోట్ 16వ వార్డు ఎల్ ఎస్ ఎస్ కాలనీ ఏర్పడి సంవత్సరాల అవుతున్నా నేటికీ మంచినీటి సమస్య ఎవరు పరిష్కరించలేదని కాలనీవాసులు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న నీటి వసతి లేక చాల ఇబ్బందులకు గురయ్యమన్నారు. ఈ సమస్య పై మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి. ఎల్ ఎస్ ఎస్ కాలనీలో మంచినీటి పైప్లైన్ లేవని నూతన పైప్ లైన్ వెయ్యాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు. ఆమె చేసిన అలుపెరుగని పోరాటం ఫలితంగా నేడు తమ కాలనీకి జలమండలి అధికారులు నూతన పైప్ లైన్ వేసి నీరు అందించారు అని తెలిపారు. దీంతో ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో బాధపడుతున్న కాలనీకి నీటి వసతి కలిగిందని. కాలనీ వాసులు మాజీ కార్పొరేటర్ తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు టింకు రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎస్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బాలాపూర్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 01):బాలాపూర్ పోలీసులు మానవత్వం చాటుకున్నారు. విది నిర్వహణలో ఉన్న బాలాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన పెట్రోల్ వాహన ఇన్చార్జ్ నరేంద్ర కుమార్, వెంకటేష్ ఇద్దరు పిల్లలను పాఠశాలలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ లోని పెట్రోల్ వాహన బృందానికి బాలాపూర్ గ్రామం నుండి డయల్ 100 ద్వారా కాల్ వచ్చింది. బాలాపూర్ ప్రాంతంలో నివాసముంటున్న భార్గవి(35)కి 12 సంవత్సరాల బాలుడు సారధి , 11 సంవత్సరాల మేఘ శ్రీ అమ్మాయి ఉన్నారు.ఆమె భర్త రెండు సంవత్సరాల క్రితం మరణించాడు.దీంతో భార్గవి మానసికంగా బాధపడుతూ,ఆర్థిక సమస్యల కారణంగా తన ఇద్దరు పిల్లలను పాఠశాలలకు పంపలేకపోయింది. విషయం తెలుసుకున్న పెట్రోల్ కార్ ఇన్చార్జి నరేందర్ అతని బృందం వెంటనే స్పందించి బాలుడిని జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతిలో చేర్పించారు. బాలికను బాలాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతిలో చేర్పించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాంచందర్ రావ్‌ని కలిసిన బుక్క వేణుగోపాల్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూలై 01) 5 : బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకులు ఎన్. రాంచందర్ రావు ఎన్నికైన సందర్భంగా హైదరాబాద్ వేద కన్వెన్షన్ లో పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పాల్గోని బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుల రాంచందర్ రావ్ ని లువాతో సన్మానించి పూల గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి నానవల్ల కుమార్ యాదవ్, బీజేవైఎం శంషాబాద్ మండల అధ్యక్షులు బుక్క ప్రవీణ్ కుమార్, ఎలాగని నగేష్ గౌడ్, కనకమామిడి కిట్టు, శివ, కమల్ ఆనంద్, ప్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డు పంపిణీ


కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎంపీఓ కార్మిక నాయకులు

● పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై దేశవ్యాప్తంగా జూలై 9న
● సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, యు.బుగ్గప్ప

**యాలాల్ మేజర్ న్యూస్: (జూలై 01)**
తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మండలం ఎంపీవో యాదయ్య కు జూలై 9న దేశవ్యాప్త సమ్మె నోటీస్ ఇచ్చారు,సిఐటియు దేశవ్యాప్తంగా కార్మికుల సంఘాల సమ్మె జూలై 9 జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్, యు.బుగ్గప్ప తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ...
గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు రాక చాలా దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని గత సంవత్సరం కాలంగా పంచాయతీ ఉద్యోగులకు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతున్నదని ముఖ్యమంత్రి స్వయంగా పంచాయతీ ఉద్యోగులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ప్రతి నెల చెల్లిస్తామని జనవరిలో ప్రకటించినప్పటికీ అమలు చేయలేక సిబ్బంది చాలా ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్రంలో 51వేల మంది ఇన్సూరెన్స్ సౌకర్యం లేక చాలా నష్టపోతున్నారని 40 సంవత్సరాల నుండి పనిచేసిన కనీస వేతనం చట్టబద్ధమైన సౌకర్యాలు నోచుకోక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని అనేక సంవత్సరాలుగా పారిశుద్ధ్య పనులలో నిమగ్నమై గ్రామాలను సస్యశ్యామలంగా ఉంచుతున్న వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను అవలంబిస్తుందని స్వయంగా అన్నారు, గ్రామ పంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డుల పంపిణీ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు ఎంపీవో యాదయ్య కార్మికులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ..కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే విధంగా కార్డులను అందించడం చాలా మంచి పరిణామం అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు ఆరిఫ్,కార్మికులు షెబ్బీర్, శ్యామమ్మ, అంతమ్మ,చంద్రప్ప, మొగులప్ప,లక్ష్మి,శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు...



# బీఎల్ఏలను నియమించుకోవాలి

## రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బి.విజయ్‌కుమార్

**కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 1) :** పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్)లను నియమించుకోవాలని తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓటరు నమోదు, జాబితాలో మార్పులు, చేర్పులు తదితర వాటిపై చర్చించారు. ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని, 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్ర యుధం లాంటిదన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, ఆర్ఐ రాఘవేందర్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శలో వైద్యుల దినోత్సవం


వైద్యుల దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 1):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు డాక్టర్ బీసీన్ చంద్రరాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి పవిత్రమైందని, ఆపదలో వైద్య సేవలతో ప్రాణాలను రక్షిస్తారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటి వద్ద పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది : కమిషనర్ వెంకట్ రెడ్డి

## 100 రోజుల కార్యాచరణలో భాగంగా చీర్యాలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):**
"ప్రజలందరూ స్వచ్ఛతలో భాగస్వాములై ప్రతి ఇంటి వద్ద చెత్తను వేరు చేసి మున్సిపాలిటీకి సహకరించాలని కోరుతున్నాం. దోమల పెంపకం ఆగాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్న భావన ప్రతి ఒక్కరిలో బలపడాలి. పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ప్రధాన ఆయుధం. అందుకే ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేస్తున్నాం" అని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకట్ రెడ్డి సూచించారు.
100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం 30వ రోజు చీర్యాల గ్రామంలో పలు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల్లో ఆరోగ్య స్థితిపై చైతన్యం కల్పిస్తూ, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణపై ప్రచారం, తడి %-% పొడి వ్యర్థాల వేరు చేయడం, పెంపుడు,వీధి కుక్కల జనన నియంత్రణ, వాణిజ్య లైసెన్సులు, స్వయం సహాయక సంఘాల సర్వేలు, వీధి విక్రేతల గుర్తింపు, భువన్ సర్వే, పబ్లిక్ టాయిలెట్ పరిశీలన, డ్రైన్ శుభ్రత, ఇంటింటికీ మొక్కల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ కె. ప్రభు, స్నేహ సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.
రోజువారీ కార్యక్రమాల్లో గ్రీన్ ప్రోటోకాల్‌లు, పాదల తొలగింపు, వాణిజ్య లైసెన్స్ లేని ఆస్తుల గుర్తింపు, వీధి విక్రేతల సమీక్ష, పబ్లిక్ టాయిలెట్ సందర్శన, గోడలపై చిత్రలేఖనాలు, గుంతల పూడ్చే పని, డ్రైన్లపై మెష్ ఏర్పాటు, పాడైన భవనాల తొలగింపు వంటి అంశాలు ఉన్నాయి.
ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యాన్ని, పారిశుధ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం లక్ష్యమని అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో స్వచ్ఛత లక్ష్యాన్ని సాధించనున్నట్లు మున్సిపల్ అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు.



చీర్యాలలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో కమిషనర్ వెంకట్ రెడ్డి..


ఇంటింటికి మొక్కల పంపిణీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

# కీసర దాయరలో పట్టపగలే దొంగతనం..!

**- రైతుల చాకచక్యంతో ఇద్దరు దొంగలు పట్టుబడి పోలీసులకు అప్పగింత**

కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):
కీసర మండలం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని దాయర గ్రామంలో మంగళవారం జరిగిన దొంగతన ప్రయత్నాన్ని స్థానిక రైతులు అడ్డుకుని, ఇద్దరు అనుమానితులను పట్టుకొని పోలీసులకు అప్పగించారు.స్థానిక రైతు నక్క రాములు వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బోరు మోటార్లు, డోర్లు తదితర పరికరాలను దొంగిలించేందుకు వచ్చిన ఇద్దరిని రైతులు గమనించారు. వెంటనే సమీపంలో ఉన్న తోటి రైతులు నక్క బాబు, నక్క కృష్ణ, గణేష్, నక్క పెద్ద కృష్ణ వెంటనే స్పందించి చాకచక్యంగా అనుమానితులను అడ్డుకొని పట్టుకున్నారు. పట్టుబడిన వారు బీబీనగర్ మండలంలోని జియపల్లి ప్రాంతానికి చెందినవారిగా భావిస్తున్నారు. సంఘటనపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని కోరారు.
**ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ** "పట్టపగలే ఇలా దొంగతనానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా విచారణ జరిపించాలి. గతంలో కూడా ఇలాగే మోటార్లు, వైర్లు పోయిన సంఘటనలు చాలానే చోటుచేసుకున్నాయి. వారి వద్ద నుంచి మరిన్ని వివరాలు వెలికితీయాలి. తగిన చర్యలు తీసుకోవాలని మేం కోరుతున్నాం," అని పోలీసులకు వినతిపత్రం అందజేశారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల నాటింపు

## కెనరా బ్యాంక్ 120వ స్థాపన దినోత్సవం సందర్భంగా మేడ్చల్ కలెక్టరేట్‌లో కార్యక్రమం


కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఉద్యోగులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 1):**
కెనరా బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం మొక్కల నాటింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సి. శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రాణవాయువు విడుదల చేసే మొక్కలు, పండ్ల చెట్లు తదితర విభిన్న జాతుల మొక్కలను నాటి, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించారు. "జీవకోటి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి" అని లీడ్ బ్యాంక్ మేనేజర్ శివ ప్రసాద్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, డిఆర్డీఏ సూపరింటెండెంట్ పారిజాతం, జేడీయం దివాకర్, డిపిఎంలు, రెవెన్యూ శాఖకు చెందిన టి. సంతోష్ కుమార్, ఇతర రెవెన్యూ సిబ్బంది, స్పోర్ట్స్ శాఖ సిబ్బంది, లీడ్ బ్యాంక్ సిబ్బంది మరియు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, ఈ వారాంతంలో ఇలాంటి కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు, జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో మొత్తం 500 మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.



# చేతి వృత్తిని వ్యాపారం చేస్తే చూస్తూ ఊరుకోము?

- అన్య మతస్తులు కార్పొరేట్ సెలూన్ లను పెట్టడానికి వీల్లేదు
- న్యాయం కోసం హై కోర్టును ఆశ్రయిస్తాం
- నాయి బ్రాహ్మణుల సంక్షేమ విభాగం, రిటైర్డ్ ప్రొఫెసర్ ఎం. బాగయ్య
- జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన నాయి బ్రాహ్మణ సోదరులు



**వికారాబాద్ జిల్లా, జూలై 01:** కార్పొరేట్ సెలూన్లకు తావివ్వకుండా ప్రభుత్వ పెద్దలు, అధికారులు నాయి బ్రాహ్మణులు సంక్షేమానికి కృషి చేయాలని నాయి బ్రాహ్మణ సంక్షేమ విభాగం పెద్దలు, ప్రొఫెసర్ ఎం.భాగయ్య అన్నారు. మంగళవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం లో స్థానిక నాయి బ్రాహ్మణ (మంగలి) సోదరులతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ను కలిసి తమ వృత్తిలోకి అన్యమతస్థులు, కార్పొరేట్ సంస్థల ముసుగులో చేరడాన్ని వ్యతిరేస్తున్నట్లు విన్నవించడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... నిజాంల కాలంలో 12 కులాలకు ఇనామ్ భూములు ఇవ్వడం జరిగిందని,ఈ 12 కులాలు వృత్తి ధర్మాన్ని నెరవేర్చే సేవా కులాలు అని గుర్తు చేశారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణులకు 5 వృత్తి ధర్మాలు ఉన్నాయని, అందులో ఒకటి క్షౌరము, మంగళ వాయిద్యం, వైద్యము, మంత్రసాని, (కాగడా) దివిటీ. ఇకపోతే నాయి బ్రాహ్మణులనీ పిలవడానికి గల కారణం పరిశీలిస్తే బ్రాహ్మణులలో సగం పనులు తామే నిర్వహిస్తాం అని అందుకే అలా పిలుస్తారన్నారు. ఉదయం లేచిన కాడి నుంచి అన్ని ముఖ్య దేవాలయాల్లో మేలుకొలుపు నుండి దివిటీ పట్టే వరకు నాయి బ్రాహ్మణుల వృత్తి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అంతేగాక 1982 సంవత్సరంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఫెడరేషన్లుగా సాధించుకోవడంతో పాటు ఆ సమయంలో ప్రభుత్వం నుండి కుల వృత్తికి సంబంధించిన సామాగ్రిని కూడా పొందడం జరిగిందన్నారు. ఇతర మతాలకు చెందిన కొందరు వచ్చి సెలూన్లు పెట్టుకొని నాయి బ్రాహ్మణుల వృత్తి దోచేద్దామని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమన్నారు. ఈ విషయంలో తాము హై కోర్టును ఆశ్రయించి కోర్టు నుండి ఆర్డర్ తీసుకొస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి సిపి రెడ్డి, నాయి బ్రాహ్మణ సోదరులు, సంఘసభ్యులు శేఖర్, రఘుపతి, రమేష్, భగవాన్, నాగరాజు, నరేష్, సంతోష్, రాజు, నర్సిములు, ఎం. నరేష్, వేంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన దమ్మాయిగూడ కమిషనర్ వెంకట్ రెడ్డి

**100 రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలంటూ కలెక్టర్ సూచన**



**కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వెంకట్ రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి (ఐఏఎస్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో సమాలోచనలు జరిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ వెంకట్ రెడ్డికి సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడి అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్




వేములనర్వలో బీఆర్ఎస్ నాయకుడు సరికొండ యాదయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట, మేజర్న్యూస్ (జులై 01): కేశంపేట మండలం వేములనర్వకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు, గ్రామ కమిటి మాజీ అధ్యక్షుడు సరికొండ యాదయ్య అంత్యక్రియల్లో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. సరికొండ యాదయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో భాధపడుతూ సోమవారం మృతి చెందారు. మంగళవారం యాదయ్య మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కేశంపేట మాజీ ఎంపిపి రవీందర్‌యాదవ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాడ్యాల పర్వత్‌రెడ్డి, జగత్‌రెడ్డి, చిర్ర చంద్రయ్య, పోరండ్ల చంద్రయ్య, కటికె రమేష్, యాదయ్య, గోపాల్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు అభివృద్ధి పనుల కోసం యాక్షన్ ప్లాన్

### మున్సిపల్ ప్రత్యేకాధికారి శ్రీనివాస్



పారిశుద్ధ్యకార్మికులకు శానిటేస్సింగ్ కాట్స్ పంపిణి చేస్తున్న మున్సిపల్ అధికారులు

**మహేశ్వరం, మేజర్న్యూస్ (జూలై 01):** మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులను చేపట్టేందుకు వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారని మున్సిపల్ ప్రత్యేకాధికారి బోనగిరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తుక్కగూడ మున్సిపల్ కార్యాలయం లో ప్రభుత్వ ఆదేశాలతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమం లో భాగంగా 30వ రోజు సానిటేషన్ సిబ్బందికి సబ్బులు, నూనెలు, మాస్కులు, హ్యాండ్ గ్లాస్లు రేడియం జాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల రేడియం జాకెట్స్ వేసుకొని, హ్యాండ్ గ్లాసులు మాస్కులు వాడుచూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించడం జరిగింది. కమీషనర్ వాణి మాట్లడుతూ.. పారిశుధ్య కార్మికులు అందరు ఇన్సురెన్సు పాలసీ తీసుకోవాలని సూచించారు. ఇన్సురెన్సు పాలసీ తీసుకున్న వారు రెన్యువల్ సమయంలో సరిపడ డబ్బులు అకౌంట్‌లలో నిల్వ ఉంచుకోవాలి అని సూచించనైనది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లేష్, స్ఫూర్తి, శ్రీహరి, పురపాలక సంఘం వార్డు అధికారులు, సానిటేషన్ జవాన్స్, పురపాలక పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్రపురి కాలనీలో రో హౌస్‌లు కూల్చివేతలు...

### కోర్టు ఆదేశాల మేరకు కూల్చివేతలు..





మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 1): మణికొండ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు నిర్వహించారు. మణికొండ మున్సిపల్‌లోని చిత్రపురి కాలనీలో కోర్టు ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సంతోష్ సింగ్ ఆద్వర్యంలో అక్రమ నిర్మాణాలు, రో హౌస్‌లు కూల్చివేతలు చేశారు. సినిమా పెద్దలు వారికి నచ్చిన వారికి బయట వ్యక్తులకు, ఎన్ఆర్ఐలకు అమ్మకానికి పెట్టడంతో వారిపై సినిమా ఆర్టిస్టులు ఎన్నొ సార్లు కోర్టుకు ఎక్కిన సంగతి తెలిసిందే. అయితే మంగళవారం మున్సిపల్ అధికారులకు సెక్షన్ 54 ఎంక్వైరి కొలిక్కి రావడం జరిగింది. 4213 ప్లాట్లు ఉండగా పక్కనే రో హౌస్ నిర్మాణాలు చేశారు. ఇందులో అంత బయట వ్యక్తులు ఫేక్ ఆర్డర్‌లు చేర్చడం జరిగింది. దీంతో నిజమైన సినిమా ఆర్టిస్టులు కొర్డుకు ఒక్కడంతో కోర్డు ఈ అక్రమ నిర్మాణాలకు మణికొండ మున్సిపల్ అధికారులకు వెంటనే కూల్చివేయాలని ఆదేశాలు ఇవ్వడంతో అధికారులు కూల్చివేతలు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను.
వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# పెండింగ్ వేతనాల కోసం డీఈఓను కలిసిన ఎస్.టి.యు నాయకులు

## రెండు రోజుల్లో స్కావెంజర్ల వేతనాలు చెల్లించాలని అధికారులకు డీఈఓ ఆదేశం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధిమేజర్ న్యూస్, (జూలై 1):**
మేడ్చల్ జిల్లా స్కూల్ అసిస్టెంట్ స్కావెంజర్ల పెండింగ్ వేతనాలపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్.టి.యు (స్టేట్ టీచర్స్ యూనియన్) నాయకులు జిల్లా విద్యాధికారి విజయ కుమారిని మంగళవారం కలిశారు.
ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎస్.టి.యు అధ్యక్షుడు బి. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎన్. సుధాకర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఊరెళ్ల విఠల్ తదితరులు డీఈఓ విజయ కుమారితో చర్చించారు. సమస్యను సీరియస్‌గా పరిగణించిన డీఈఓ వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బందిని సంప్రదించి, పెండింగ్ స్కావెంజర్ వేతనాలను రెండు రోజులలోగా చెల్లించాల్సిందిగా సూచనలు జారీ చేశారు.
అంతేగాక, పెండింగ్ బిల్లుల పరిష్కారంపై జిల్లా ఖజానా అధికారిని కూడా ఎస్.టి.యు నాయకులు కలిశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ధనుంజయ్, శామీర్‌పేట, కీసర, దుండిగల్, అల్వాల్ మండలాల నుంచి నాంచారయ్య, సతీష్, రామకృష్ణ, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి తమ కుటుంబ సహకారం ఎప్పుడు ఉంటుంది

## ఘట్‌కేసర్ రైతు సేవ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జులై 01) :**
గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి తమవంతు సహకారం ఎప్పుడు ఉంటుందని ఘట్‌కేసర్ రైతు సేవ సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతనంగా నిర్మించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్ల నూతన ఆలయాల నిర్మాణానికి సహకార సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి, సోదరులు పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయవల్లి రాజేశ్వర్ రెడ్డిలు ఆలయాల నిర్మాణానికి కావాల్సిన స్టీల్ అందివ్వనున్నట్లు మంగళవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు హామి ఇచ్చారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదాలు మున్సిపాలిటీ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు బోదాసు సురేష్, ప్రధాన కార్యదర్శి కొమ్ముల ప్రశాంత్, కమిటీ ముఖ్య సలహాదారులు గోకారం అంజనేయులు గౌడ్, ఉపాధ్యక్షులు పరమేష్ గౌడ్, ప్రచార కార్యదర్శి చిన్నపాక సంజయ్ కుమార్, శివ చౌదరి, నాయకులు మధు, అజయ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవీందర్, సుంచు సతీష్, రవి, నరేష్, శివ సాయి, రాహుల్, రమేష్, భార్గవ్, రాజీవ్ గృహకల్ప యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ఆలయ కమిటీ సభ్యులతో బోయపల్లి బ్రదర్స్.**

# బాలల హక్కుల పరిరక్షణే లక్ష్యం

- బాల కార్మికులు లేని జిల్లాగా మేడ్చల్‌ను అభివృద్ధి చేద్దాం
- కమిషన్ సభ్యురాలు చందన



**సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాతున్న కమీషన్ సభ్యురాలు చందన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 1):**
పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని జిల్లా మొత్తాన్ని బాల కార్మికులు లేని జిల్లాగా తీర్చిదిద్దాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు చందన పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్%-%11 సమీక్షా సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా,జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ తో కలసి సమావేశంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాల కార్మికుల నిర్మూలన కోసం అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో పిల్లలకు అండగా నిలిచే విధంగా సంక్షేమ చర్యలు ఉండాలని సూచించారు.

**పారిశ్రామిక వాడల్లో బాల కార్మికులు ఉండ కూడదు - కలెక్టర్ మను చౌదరి:**
జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి మాట్లాడుతూ, పారిశ్రామిక ప్రాంతాల్లో బాల కార్మికులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జవహర్‌నగర్, సూరారం ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. అనాథ, దుర్భర పరిస్థితుల్లో ఉన్న పిల్లలను గుర్తించి మిషన్ వాత్సల్య పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో పది సంరక్షణ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు.

**చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి - సభ్యురాలు సరిత**
జిల్లా బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు సరిత మాట్లాడుతూ, బాల కార్మికులను నియమించే యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పిల్లల హక్కులు పరిరక్షించాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు.

**24/7 సేవలు అందుబాటులో ఉంటాయి - చైర్‌పర్సన్ రాజా రెడ్డి**
చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రాజా రెడ్డి మాట్లాడుతూ, జూలై నెలలో రక్షించబడే పిల్లల కోసం 24 గంటల సేవలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ, భిక్షాటన, వదిలేయబడిన పిల్లలను రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి, వారి పునరావాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

**తక్షణ సమాచారం కోసం**
- 1098 - బాలల హక్కుల హెల్ప్‌లైన్
- 100 - అత్యవసర సమాచారానికి
- మిషన్ వాత్సల్య పోర్టల్
- గుర్తించిన పిల్లల వివరాల నమోదు
- ప్రజల సహకారం అత్యవసరం



**సమావేశంలో...మాట్లాతున్న కలెక్టర్ మను చౌదరీ**

ఈ సమావేశంలో,కార్మిక శాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరీ, డీఈవో విజయ కుమారి, పంచాయతీరాజ్ శాఖ, సైబరాబాద్-రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లు, ఆర్పీఎఫ్, ఎక్సైజ్ శాఖ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు రామ్మోహన్, బీఆర్‌బీ కోఆర్డినేటర్ తిరుమలాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఇంతియాజ్ తదితరులు హాజరయ్యారు.



**ఆపరేషన్ ముస్కాన్ వాల్ పోస్టర్‌ని ఆవిష్కరిస్తున్న అధికారులు**

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం...

## మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి



**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 01)**
ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్ పల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలియాబాద్ పురపాలక సంఘం మజీద్ పూర్ గ్రామానికి చెందిన తురాయి వీరస్వామి గౌడ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 45 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ...... ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో శామీర్ పేట మండలం బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు బి. నరసింహారెడ్డి,తూము కుంట పురపాలక సంఘం బీఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు యాదవ్, నాయకులు గోనె హరి మోహన్ రెడ్డి, యూసఫ్ బాబా, హనుమాన్ దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్లపల్లి పాపమ్మ సేవా విరమణకు.. ఘనంగా వీడ్కోలు



**పదవీవిరమణ వీడ్కోలు తెలిపిన.. పాలక మండలి**

కీసర,మేజర్ న్యూస్ (జూలై 1):
ప్రముఖ పుణ్యక్షేత్రం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉద్యోగిగా విధులు నిర్వర్తించిన తంగళ్లపల్లి పాపమ్మకు సోమవారం ఆమె సేవా విరమణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ టి. నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు, వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, ఆలయ పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు. వారు పాపమ్మను సన్మానించి, ఆమె సేవలను అభినందించారు.ఆలయ అభివృద్ధికి ఆమె చూపిన నిష్ఠ, కృషి చిరస్మరణీయమని అధికారులు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌కు గౌరవం

## బోడుప్పల్ నివాసి ఎలగందుల వెంకటేశ్వర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్‌గా పదోన్నతి

**సోమాజిగూడ/మేజర్ న్యూస్:**
కేంద్ర జల కమిషన్ (CWC), న్యూఢిల్లీలో బోడుప్పల్‌కు చెందిన ఎలగందుల వెంకటేశ్వర్లు గారు సూపరింటెండింగ్ ఇంజినీర్‌గా పదోన్నతిని పొందారు. ఈ పదోన్నతి 2025 జూన్ 27 నుండి అమలులోకి వస్తుందని అధికారులు ప్రకటించారు.కృష్ణా, గోదావరి వృత్తాల్లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు , హైడ్రోలాజికల్ సేవలు మరియు జలవనరుల నిర్వహణలో విశిష్ట సేవలు అందించారు.ఇప్పుడు హైదరాబాద్‌లోని కేంద్ర జలవనరుల కార్యాలయం లో గోదావరి నదిలో హైడ్రోలాజికల్ పరిశీలనలు, వరద హెచ్చరికల రూపొందింపు, మార్ఫోలాజికల్ అధ్యయనాలు, జల నాణ్యత పర్యవేక్షణ వంటి కీలక బాధ్యతలను ఆయన నిర్వహించనున్నారు. ఈ పదోన్నతిని పురస్కరించుకొని, సహచరులు, బంధువులు, స్నేహితులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందలు తెలియజేశారు.

# కలుషిత నీటిని సరఫరాలపై జలమండలి అధికారులపై మండిపడ్డ హిమగిరి నగర్ కాలనీ వాసులు

– కిస్మత్పూర్ సెక్షన్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కార్యాలయం ఎదుట కలుషిత నీటితో నిరసన చేపట్టిన బాధితులునెలకు నాలుగు రోజులు మాత్రమే నీటి సరఫరా అది కూడా మురుగు నీరు




గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 01)కలుషిత నీటిని సరఫరా చేస్తూ తమ ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారని జలమండలి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన హిమగిరి నగర్ కాలనీవాసులు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమగిరి నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిపివేసి. తిరిగి ఆదివారం నీటి సరఫరా చేశారని అది కూడా మురుగునీరు అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హిమగిరి నగర్ కాలనీ జలమండలి కార్యాలయం సమీపంలోని ఉంటుందన్నారు. కానీ దురదృష్టకరం ఏమిటంటే తమ కాలనీకి నెలకు నాలుగు రోజులు మాత్రమే మంచినీటి సరఫరా జలమండలి అధికారులు చేస్తారని అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని తమ గోడును పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు . ఇది ఇలా ఉంటే చాలా కాలం తర్వాత ఆదివారం మంచినీరు సరఫరా అవుతుందని సంతోషంతో నీటిని పట్టే క్రమంలో దుర్వాసన రావడంతో నీటిని పరిశీలించగా. జలమండలి సరఫరా చేస్తున్న నీటిలో నుండి దుర్వాసన వస్తుందని ఒక్కసారిగా అవాక్కయ్యమన్నారు. తాము త్రాగే నీరు ఇంత కలుషితంగా సరఫరా ఇలా చేస్తారు అని ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే వారు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని అసహనం వ్యక్తం చేశారు. దీంతో తమ కాలనీవాసుము అందరం కలిసి సోమవారం జలమండలి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. జలమండలి అధికారులకు ప్రజల ప్రాణాలు అంటే లెక్క చేయడం లేదని కేవలం నీటి బిల్లుల పై ఉన్న మమకారం స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడంలో లేదని మండిపడ్డారు. కనీసం నెలకు నాలుగు సార్లు కూడా మంచినీటి సరఫరా చేయడం లేదని. సరఫరా చేస్తున్న కూడా కలుషితమైన నీటి ని సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి బిల్లులు మాత్రం క్రమం తప్పకుండా నెలనెలా తమతో వసూలు చేస్తున్నారని అన్నారు. ఇటు మంచినీటి బిల్లులు కడుతూ తమకు నిత్యవసరాలకు జలమండలి సరఫరా చేస్తున్న నీరు సరిపోక వందలాది రూపాయలు పెట్టి వాటర్ ట్యాంక్ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అధికారుల తీరు మార్చుకొని రోజు విడిచి రోజు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జలమండలి కార్యాలయం ముట్టడి చేస్తామని తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ అండ్ కాలనీ అధ్యక్షులు శాంతి కుమార్, హిమగిరి నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):తల్లి అదృశ్యంపై కొడుకు ఫిర్యాదు చేసిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో నివాసముంటున్న ఉప్పుతెల్ల బాలు, తన తల్లిదండ్రులకు ఏకైక కుమారుడు. అతని తండ్రి చిన్నతనంలోని మరణించాడు. అతని తల్లి ఉప్పుతెల్ల కవిత (38) శ్రీరామ కాలనీలో ఓ ఇంట్లో పనిచేస్తుంది. గత నెల 30న మధ్యాహ్నం 1: గంటలకు బాలు తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అతని తల్లి ఇంట్లోనే ఉంది. అదే రోజు రాత్రి 8 గంటలకు బాలు మేల్కొని చూడగా తన తల్లి ఇంట్లో కనిపించలేదు. దీంతో అతను తన తల్లి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికిన ఆచూకీలభ్యం కాకపోవడంతో ఉప్పుతెల్ల బాలు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే తన తల్లి తెలుగు భాష మాత్రమే మాట్లాడుతుందని, గతంలో రెండు సార్లు తన తల్లి ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వచ్చేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అతని ఫిర్యాదు మేరకు ఎస్సై లక్ష్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మీ సేవలకు వీడ్కోలు

### పారిశుద్ధ్య కార్మికుల పదవీ విరమణ సత్కారం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలను వెలకట్టలేము, వారి ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పనిచేసి, వారి సేవలకు నేటితో వీడ్కోలు పలికారు. జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న చామ నరసమ్మ, యంజాల పోచమ్మ, యంజాల అమృత, మంద పెంటయ్య నేటితో పదవి విరమణ పొందారు. ఈ మేరకు మున్సిపల్ శానిటేషన్ అధికారి ఎం శ్రీనివాస్, పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం మరాఠా భవన్ లో పదవి విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా వారు చేసిన సేవలు మరువలేనివన్నారు. క్రమం తప్పకుండా విధులు నిర్వహిస్తూ, మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచి, సమాజానికి వారి సేవలను తెలియజేశారన్నారు. అధికారులు పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి తగిన ఫలితం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి సుదర్శన్, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిలయన్స్ కాలనీలో రహదారుల నరకయాతన

### రోడ్లు వేయాలని అధికారులకు కాలనీ ప్రజల విన్నపం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 01):జల్ పల్లి మున్సిపాలిటీ రిలయన్స్, బృందావన్ కాలనీలో రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి నాయకుడు షేర్ సింగ్ యోగి అన్నారు. సోమవారం ఆయన కాలనీ వాసులతో కలిసి రిలయన్స్, బృందావన్ కాలనీ పర్యటించారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ యోగి మాట్లాడుతూ. రిలయన్స్, బృందావన్ కాలనీలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉంటే కాలనీ వాసుల మందరం ఇంటికి కొంత డబ్బులు జమ చేసుకొని రూ.29 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసుకొని డ్రైనేజ్ సమస్యను పరిష్కరించుకున్నామన్నారు.కానీ కాలనీలో రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ అధికారులు కనీసం రోడ్లైన వేసి అభివృద్ధికి సహకరించాలని, విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాలనీలలో మంచినీటి సౌకర్యం లేదన్నారు. విద్యుత్తు స్తంభాలు లేవన్నారు. కాలనీలో 80శాతం ఇంటి టాక్స్ లు కడుతున్నా మున్సిపల్ అధికారులు ఎలాంటి వసతులు కల్పించడం లేదన్నారు. ముఖ్యంగా ప్రతిరోజు దేవుడు దర్శనం కోసం కాలనీలలోని ఆలయాలకు వెళ్ళినప్పుడు అస్థవ్యస్థంగా రహదారులు ఉండడంతో భక్తులు తీవ్ర అసహహానికి గురవుతున్నారని తెలిపారు.రహదారులు అస్తవ్యస్తంగా ఉండడంతో వాహన దారులు కిందపడి ప్రమాదాలు గురవుతున్నారన్నారు. వృద్ధులు, బడికి వెళ్లే చిన్నారులు రహదారులలో నడవలేని పరిస్థితి ఉందన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని త్వరలో కాలనీల సమస్యలపై ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్ ను, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ను కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు.

# కళ్యాణలక్ష్మి పథకంపై ఇంత అలసత్వమెందుకు..!

- మాడ్గుల మండల వ్యాప్తంగా 2022 నుండి పెండింగ్‌లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ దరకాస్తులు
- అధికారులు నిర్లక్ష్య వైఖరితో లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఏఎమ్‌సి మాజీ చైర్మన్ అసహనం
- ఈనెల రెండో వారంలో వైద్యా ఆరోగ్యశాఖమంత్రి పర్యటన వరకు లబ్ధిదారులందరికి చెక్కులు జారిచేయాలని తహసీల్దార్‌ను కోరిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 01): దేవుడు కరుణించినా.. పూజారీ కనికరించలేదన్న చందంగా కొందరు అధికారుల అలసత్వం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరడం లేదని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తహసీల్దార్ వినయ్‌సాగర్‌తో అసహనం వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని ఇతర మండలాల్లో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చెక్కులు జారీ అవుతుండగా మాడ్గుల మండలంలో గత మూడేండ్ల కాలంగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలకు దరకాస్తు చేసుకున్న పేదలకు ప్రభుత్వం ద్వారా ఎందుకు చెక్కులు మంజూరు కావడం లేదని, పేదలను ఇబ్బందికి గురిచేయడం సరైంది కాదని ఆయ పేర్కొన్నారు. మాడ్గుల మండల వ్యాప్తంగా 2022 నుండి ఇప్పటివరకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారుల దరకాస్తులు పెండింగ్‌లో ఉండడంపై మంగళవారం ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తహసీల్దార్ వినయ్‌సాగర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను 30 పడకల ఆసుపత్రి స్థాయిపెంపుకు సంబంధించి ఈనెల రెండో వారంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాచే శంఖుస్థాపన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి, షాదిమెబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులు జారీచేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌ను భట్టు కిషన్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 2022 సంవత్సరంలో పది లోపు దరకాస్తులు పెండింగ్‌లో ఉండగా 2023 నుండి 2024 వరకు వచ్చిన 255 దరకాస్తులను విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని, ఇటీవల 80 దరకాస్తులు రాగా వాటిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిఫారస్ కొరకు పంపుతున్నట్లు తహసీల్దార్ వినయ్‌సాగర్ ఏఎమ్‌సి మాజీ చైర్మన్‌కు వివరించారు. కార్యాలయంలో సిబ్బంది కొరత, వర్క్‌లోడ్ మూలంగా కొంత జాప్యం జరిగినప్పటికి తాను బాధ్యతలు చేపట్టిన మూడు నెలల్లోనే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు. బికెఆర్ తహసీల్దార్‌ను వివరాలు అడిగిన సమయంలో ఆయన వెంట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఏర్పుల తిరుపతయ్య, ఎల్.ఎన్.రెడ్డి, పులి కృష్ణ,, తోలు తిరుపతయ్య, వివిధ గ్రామాల బాధితులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రముఖ వైద్యులను అవార్డులతో సత్కరించిన లయన్ డా. ఎస్.పి. భారతి




సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః గౌతంనగర్ లయన్స్ క్లబ్, ఎస్.ఆర్.ఆర్. చారి టెబుల్ ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగ ళవారం చిక్కడపల్లిలోని శ్రీత్యాగ రాయ గాన సభలో జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా లయన్ డా. ఎస్.పి. భారతి పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రముఖ వైద్యులను ఘనంగా సత్కరించి, అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి మాట్లాడుతూ సమాజంలో పూర్వ కాలంనుంచి వైద్యులకు ఎంతో పేరు,ప్రఖ్యాతలు ఉన్నాయని,వైద్యులు దేవుడి దూతలుగా తమవంతు పాత్ర నిర్వహించి, ప్రాణ ప్రాయస్థితిలోనున్న రోగులకు పునర్ జన్మను పోషించడంలో డాక్టర్లు ఎంతో కీలక పాత్రను పోషిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ సందర్భంగా డా. ఎస్.పి. భారతి ప్రత్యేకంగా వైద్య రత్న అవార్డు గ్రహీతలు అయిన డా. జె. ప్రదీప్‌కుమార్,డా. షరీఫ్ ఖాన్సా,డా. కొండపల్లి అపర్ణ,డా. నవీన్ సింగ్ ఠాకూర్‌లను ప్రత్యేకంగా శాలువాకప్పి పూల దండవేసి, కిరిటధారణచేసి,అవార్డు మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరిం చారు.

# తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- రూ.10వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హాండెడ్‌గా పట్టుబడ్డ తహసీల్దార్ నాగార్జున
- రాత్రి 9గంటలు పూర్తయినా ఏసిబి విచారణలోనే తహసీల్దార్
- తహసీల్దార్ పట్టుబడ్డ వివరాలు వెల్లడించిన ఏసిబి రంగారెడ్డి జిల్లా డిఎస్‌పి ఆనంద్‌కుమార్






తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూలై 01): తలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఏసీబీ దాడులు జరిగాయి. ఈ దాడుల్లో తహసిల్దార్ నాగార్జున పదివేల లంచం తీసుకుంటూ ఏసీబికి పట్టుబడ్డాడు. ఏసీబీ రంగారెడ్డి జిల్లా రేంజ్ డిఎస్‌పి ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన ఇనుముల సాయమ్మ అనే మహిళా రైతు తనకున్న 22 గంటల భూమిని తన 6మంది కుమారులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు జూన్ 9న స్లాట్ బుక్ చేసుకుంది. అనంతరం జూన్ 10న తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ నాగార్జునను కలిసి తనకుమారులకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయమని కోరినట్లు తెలిపారు. గత వారం రోజులుగా ప్రతిరోజు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ దగ్గర పని చేస్తున్న వీఆర్ఏ యాదగిరిని కలువగా ఒక్కొక్క డాక్యుమెంట్ కు 2రూపాయల చొప్పున 12వేల రూపాయలు డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో అన్ని డబ్బులు ఇచ్చుకోలేమని, ఏసిపి అధికారులను సంప్రదించడంతో మంగళవారం తన డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన మహిళా రైతు కుమారుడి నుంచి వీఆర్ఏ యాదగిరి 10వేల రూపాయలు లంచం తీసుకుని తహసీల్దార్ నాగార్జునకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి ఆనంద్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రైతుల నుంచి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం 10వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా వీఆర్ఏ, తహసీల్ధార్‌లు పట్టుబడినట్లు తెలిపారు. తహసీల్దార్ నాగార్జునకు చెందిన సొంత ఇల్లు, ఇతర ఆస్థులు, స్థలాలపై ఏసీబీ ఆధ్వర్యంలో విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ తహసీల్ధార్ నాగార్జున నుండి ఎవరైనా బాధితులు ఉంటే నేరుగా తమ కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈదాడుల సమయంలో తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కందుకూరు ఆర్డీఓ కూడ చేరుకున్నారు. కాగా రాత్రి 9గంటలు పూర్తవుతున్నా తహసీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారుల విచారణ కొనసాగుతున్నది.

# ఆలోచింపజేసిన శ్రీచైతన్య జూబ్లీహిల్స్ హరిత కార్యక్రమం






హైదరాబాద్, మేజర్‌న్యూస్: మంగళవారం శ్రీచైతన్య స్కూల్ జూబ్లీహిల్స్ శాఖ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా జరిగిన గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ నిరోష కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాల ప్రాంగణంలో విద్యార్ధులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమస్త జీవరాశికి ప్రాణాధారమైన చెట్టు రోజురోజుకు అంతరించిపోతున్నాయని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవ మనుగడ ప్రశ్నార్ధకమవుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరు బాధ్యత వహించి మొక్కలు నాటాలని, తద్వారా భవిష్యత్ తరాలను కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఈజీ రైటింగ్ ఎలక్షన్, డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించి విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే నిర్వహించిన "ర్యాలీ" ఎంతగానో ఆకట్టుకుని, ఆలోచింపజేసేదిగా ఉంది. ఈకార్యక్రమంలో ఏజిఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, జోనల్ కోఆర్డినేషన్స్ జయకుమార్, ఐపిఎల్ ఇంచార్జ్ శరణ్, 'ఎస్' బ్యాచ్ ఇంచార్జ్ ప్రణీత్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్ధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమం సిసిఎ ఇంచార్జ్ మౌనిక వందన సమర్పణతో ముగిసింది.

# అమరులకు ఘననివాళులు...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :బదనకల్ అమరుల20 వ వర్ధంతిసభ సుందరయ్య విజ్ఞాన కేంద్రలో జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ తోపాటు శాంతి సమరయోధుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా శాంతిగీతాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయని విమల, జస్టిస్ చంద్రకుమార్ ,ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అమరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. మావోయిస్టులు శాంతి చర్చలు జరపాలని కోరుతున్నా కేంద్రప్రభుత్వం మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేస్తుందని, ఏకపక్షంగా సాగుతున్న ఈ మారణకాండను ఆపాలని విమల పేర్కొన్నారు.

# మెజీషియన్ డా.బీవీ పట్టాభిరామ్ ఇకలేరు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణుడు, బాలసాహిత్య రచయిత,ఇంద్రజాలికుడు బీవీ పట్టాభిరామ్ (75) ఇకలేరు.సోమవారం రాత్రి గుండె పోటుతో ఆయన తుదిశ్వాస విడిచారు.ఖైరతాబాద్‌లని ఆయన స్వగృహంలో బుధ వారం ఉదయం 9గం.లనుండి 3గం.లవరకు అభి మానులకు సందర్శనార్థం ఉంచనున్నారు.బుధవారం మధ్యాహ్నం 3గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలోఆయన అంత్యక్రియలు జరుగునున్నాయి.పట్టాభిరామ్ కళాసేవ గొప్పది-బండారు దత్తాత్రేయ మెజీషియన్‌గా ఎందరో కళాకారులను తీర్చిదిద్ది ఎందరి జీవితాలనో నింపిన,ఉపాధి చూపిన మహనీయుడు డా.బీవీ పట్టాభిరామ్ అని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. బీవీ పట్టాభిరామ్ మృతిపట్ల ఆయన ఓ పత్రికాప్రకటనలో తనప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.పట్టాభిరామ్ కుటుంబసభ్యులకు ఈ కష్టకాలంలో మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేసారు.

# నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై నియామక పత్రాన్ని అందుకున్న సందర్భంగా బీజేపీ సంస్థాగత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి గీతామూర్తి నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావుకు శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గీతామూర్తిని బీజేపీ ప్రకటించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుని ఎన్నికల ప్రక్రియలో గీతామూర్తి పాల్గొనే అవకాశం కల్పించారు. గీతామూర్తి ఈ ప్రకటనపై హర్షం వ్యక్తం చేసారు.

# ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఎస్.ముజీబ్ హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, టిఎన్‌జిఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌హిల్స్‌లోని ఎం.ఎన్.జె.క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 700 మంది రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ముజీబ్‌హుస్సేనీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కేంద్ర ఫోరం అధ్యక్షులు నరసింహారెడ్డి,కార్యదర్శి ముకర్రంలు పాల్గొని,రోగుల సహయకులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కేంద్ర సంఘం తరపున బి.శంకర్,వైదిక్,ముఖీమ్ ఖురేషి, బి. శివకుమార్,చంద్రశేఖర్,మహ్మద్ వహీద్,మహ్మద్ ముస్తఫా, హబీబ్ ఛాపూష్, నయీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయాన్ని దర్శించండి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: యాదాద్రి క్షేత్రంలో దర్శించదగిన ముఖ్య ఆలయాలలో శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయం చాలా ప్రముఖమైనదిగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ ఆలయాన్ని దర్శించిన భక్తులు మానసిక ప్రశాంతత తో పాటు, తాము కోరిన కోర్కెలు తీరినట్లుగా చెబుతున్నారు. విగ్రహ విషయానికి వస్తే నాగార్జునసాగర్ దగ్గర దుర్గి గ్రామంలో తయారు చేయబడినది. ఈ సరస్వతీ విగ్రహం ప్రత్యేకమైనదిగా 25 సంవత్సరాల నాడు తయారు చేయబడినది. ఇంటిలోనే పూజించటం జరిగినది విగ్రహంలో నేనున్నానని అమ్మ మహిమ చూపడం జరిగినది. ఐదు సంవత్సరాలు క్రితం విగ్రహ ప్రతిష్ట జరిగినది. ఎంతో శక్తివంతమైన యంత్ర బలాలతో స్థాపించబడినది. అమ్మవారి ప్రత్యేకత అక్కడకు వెళ్లి దర్శించిన వారికి తెలుస్తుంది. పిల్లలకు అక్షరాభ్యాసములు జరుగుతున్నాయి. పెద్దలు, చిన్నపిల్లలను, చదువుకునే పిల్లలను తీసుకువెళ్లి శ్రీ వాగ్దేవి వైభవాన్ని కళ్లారా వీక్షించండి. ఈ ఆలయం పాత గుట్ట రోడ్డు శిరిడి సాయి మందిరంలో ఉన్నది. తీర్థయాత్రలు చేసేవారు అమ్మవారిని ఒకసారి అయినా దర్శించుకోండి. శ్రీ జ్ఞాన సరస్వతి దేవి సాక్షాత్తు దివి నుండి భువికి దిగి వచ్చినట్లుగా ఉంటుంది. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే గొప్ప ఆధ్యాత్మిక నిలయంగా భావించవచ్చు అని విగ్రహ దాత హైదరాబాద్ వాస్తవ్యులు బాలా త్రిపుర సుందరి చెబుతున్నారు. అమ్మవారికి యాదగిరిగుట్ట వాస్తవ్యులు బంగారు ముక్కు పుడక సమర్పించినారు.వివరముల కొరకు గూగుల్ మ్యాప్ లో సరస్వతి ఆలయం యాదాద్రి అని చెక్ చేయండి.